ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 02.09.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తమ ప్రభుత్వం అద్భుతమైన పరిపాలన అందించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

2. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి విమర్శించారు.

3. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనను విమర్శిస్తూ తెలంగాణ భవన్ లో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు ఈరోజు ఛార్జ్ షీట్ విడుదల చేశారు.

4. భూగర్భ గనుల ను ప్రైవేటుపరం చేస్తున్నారంటూ వస్తున్న వార్తలను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఖండించింది. అలాంటి ప్రతిపాదన ఏదీ లేదని స్పష్టం చేసింది.

---

పొంగులేటి

కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తమ ప్రభుత్వం అద్భుతమైన పరిపాలన అందించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వహయాంలో 8 లక్షల కోట్ల రూపాయలు అప్పు ఉన్నప్పటికీ వెయ్యి రోజులలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్ధవంతమైన పరిపాలన అందించారని ప్రశంసించారు. ప్రజా సంక్షేమం కోసం 1.76 లక్షల కోట్ల రూపాయలు తమ ప్రభుత్వం ఖర్చు చేసిందని వెల్లడించారు. కీలక పథకాల కొనసాగిస్తూ.. పెండింగ్‌లో ఉన్న సర్పంచ్ బిల్లులను చెల్లించిందని

పేర్కొన్నారు. సన్నబియ్యానికి.. క్వింటాల్‌కు 500 రూపాయలు బోనస్ అందించడం వల్ల రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి పంజాబ్ రాష్ట్రాన్ని మించి పోయిందని తెలిపారు.

డెస్క్

కిషన్ రెడ్డి

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం 1,000 రోజుల పాలన పూర్తి చేసుకోవడంపై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల హామీలను నెరవేర్చడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ఉద్యోగులు , రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగ యువత , వెనుకబడిన వర్గాలు సహా సమాజంలోని అన్ని వర్గాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారని ఆరోపించారు. బకాయి బిల్లులు , పెండింగ్ DA లపై ప్రభుత్వ ఉద్యోగుల నిరసనలను ఆయన ప్రస్తావించారు. రుణమాఫీలు , పింఛన్లు, ఆర్థిక సాయం వంటి కీలక గ్యారంటీలను విస్మరించిన ప్రభుత్వం 13 లక్షల కోట్ల రూపాయల కు పైగా అప్పులు చేసిందని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఈ పాలన గత BRS ప్రభుత్వ పరిపాలనను తలపిస్తోందని విమర్శిస్తూ .. ఎన్నికల హామీల అమలు తీరుపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

డెస్క్

ఛార్జ్ షీట్

కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనను విమర్శిస్తూ తెలంగాణ భవన్ లో జరిగిన కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు కే. తారకరామారావు, హరీష్ రావు ఛార్జ్ షీట్ విడుదల చేశారు. కేసీఆర్ హయాంలో అభివృద్ధి చెందిన వ్యవసాయం, వైద్యం, విద్యుత్, విద్య రంగాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలహీనపరిచారని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందనందుకు కాంగ్రెస్ ప్రభుత్వం జవాబు చెప్పాలంటూ వారం రోజుల పాటు నిరసనలు చేపడుతున్నట్లు తెలియజేశారు.

డెస్క్

తుమ్మల

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈరోజు న్యూఢిల్లో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలోని రఘునాథపాలెం మండలానికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ పథకం కింద అదనంగా 2 వేల ఇళ్లను కేటాయించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా మండలంలోని ఏజెన్సీ గిరిజన గ్రామీణ పంచాయతీలలో డ్రైనేజ్ మౌలికసదుపాయాల అభివృద్ధికి 110 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర సహాయ మంత్రిని కోరారు.

డెస్క్

**సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్**

భూగర్భ గనులను ప్రైవేటుపరం చేస్తున్నారంటూ వస్తున్న వార్తలను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఖండించింది. అలాంటి ప్రతిపాదన ఏదీ లేదని స్పష్టం చేసింది. ఆర్థిక నష్టాలు ఉన్నప్పటికీ, ఉద్యోగాలను కాపాడేందుకు, ప్రాంతీయ ఇంధన అవసరాలను తీర్చేందుకు ఈ ప్రభుత్వ సంస్థ 21 భూగర్భ, 17 ఉపరితల గనులను నిర్వహిస్తోంది. శాంతిఖని గనికి సంబంధించి జనవరిలో ఇచ్చిన EOI కేవలం రద్దు చేసిన పైలట్ అధ్యయనం మాత్రమేనని కంపెనీ స్పష్టం చేసింది. ఏ గనినీ ప్రైవేటు పరం చేయడం తమ లక్ష్యం కాదని, గనుల నిర్వహణ సామర్థ్యాన్ని పెంచడానికి కట్టుబడి ఉన్నట్లు సింగరేణి కాలరీస్ తెలిపింది.

డెస్క్

పొన్నం ప్రభాకర్

నల్గొండ క్రాస్ రోడ్స్ నుండి ఓవైసీ జంక్షన్ వరకు 620 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కారిడార్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

వెల్లడించారు. 3.23 కిలోమీటర్ల మేర ఎలాంటి అడ్డంకులు లేని ఈ కారిడార్ చంచల్‌గూడ, సైదాబాద్, ఐఎస్ సదన్ ప్రాంతాలలో ట్రాఫిక్ రద్దీని నివారిస్తూ, ప్రయాణ సమయాన్ని దాదాపు 30 నిమిషాల వరకు తగ్గిస్తుందని తెలిపారు.

డెస్క్

**రామచందర్ రావు**

రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని , బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. ఈరోజు హన్మకొండ జిల్లా పరకాలలో బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాము అధికారంలోకి వస్తే సెప్టెంబరు 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహిస్తామని చెప్పారు.

**సౌండ్ బైట్: రామచందర్ రావు**

పీటీసి, వరంగల్

సీఎం రేవంత్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో నివాళులర్పించారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రియింబర్స్ మెంట్ వంటి సంక్షేమ పథకాల ద్వార వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలకు ఎంతో మేలు చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు.

డెస్క్

వైఎస్

ప్రజా సంక్షేమమే పరమావధిగా జీవితాంతం పనిచేసిన మహోన్నత నాయకుడు , దార్శనిక ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. వైయస్ వర్ధంతి సందర్భంగా ఆయన నివాళులు అర్పించారు. పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతో ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ , 108 అంబులెన్స్ సేవలు దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందాయని అన్నారు.

పీటీసీ, సంగారెడ్డి

కడియం కావ్య

తమకు అధికారం దక్కలేదన్న కారణంగా బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని వరంగల్ ఎంపీ కడియం కావ్య ఆరోపించారు. హనుమకొండ డీసీసీ కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ .. కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ఇచ్చిన హామీలను నేరవేరుస్తోందని అన్నారు. ఆరు గ్యారంటీలు, మహిళా సాధికారత పథకాలు , ఉద్యోగ నియామకాలు , ఇందిరమ్మ ఇళ్లు వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు.

పీటీసీ, వరంగల్

కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా గుర్తించిన అనామలీస్ , నాన్-లింక్డ్ కేసులను నిబంధనల ప్రకారం పరిష్కరించి ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ .. ప్రస్తుతం కొనసాగుతున్న క్లెయిమ్స్ , ఆబ్జెక్షన్స్ ప్రక్రియ, డ్రాఫ్ట్ ఓటరు జాబితా అనంతరం గుర్తించిన కేసులపై సమీక్షించారు.

పీటీసీ, మెదక్

**కలెక్టర్ ప్రతీక్ జైస్**

భారత ఎన్నికల సంఘం ఆదేశాలు , మార్గదర్శకాల ప్రకారం ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కొనసాగుతున్నందున , అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో తమ పేరు, ఇతర వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. ఎస్ఐఆర్ షెడ్యూల్‌లో భాగంగా ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించారు.

పీటీసీ,సంగారెడ్డి

పైళ్ల శేఖర్ రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు ఈ రోజు నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. భువనగిరిలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో , ఆలేరులో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళన నిర్వహించారు.

పీటీసీ, యాదాద్రి

**యునెస్కో**

ములుగు జిల్లా పాలంపేటలోని గొల్లలపూడి దేవాలయాన్ని జాతీయ ప్రాముఖ్యత కలిగిన స్మారక చిహ్నంగా కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆగస్టు 31 2026 నాటి గెజిట్ నోటిఫికేషన్ ద్వారా అధికారికంగా ప్రకటించింది. యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం సమీపంలో ఉన్న ఈ త్రికూట ఆలయ నిర్మాణాలు, క్లిష్టమైన చెక్కడాలు, ప్రత్యేక శిల్పాలు ప్రధాన ఆకర్షణగా ఉన్నాయి.

డెస్క్

వీబీ రామ్ జీ

వీబీ–జీ రామ్ జీ పనులను వేగం  గా పూర్తి చేయడంతో పాటు గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, రాష్ట్ర వార్షిక కార్యాచరణ ప్రణాళిక పనులకు ప్రాధాన్యతనిస్తూ గ్రామాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని యాదాద్రి భువనగిరి జిల్లా   అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అధికారులను ఆదేశించారు.

పీటీసీ, యాదాద్రి

**ఏబీవీపీ**

పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

పీటీసీ,నాగర్‌కర్నూల్

ఫీజు దీక్ష:

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్   మెంట్,  స్కాలర్‌షిప్ బకాయిలపై విపక్షాల విమర్శలు పెరుగుతున్న నేపథ్యంలో ABVP రేపు హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద "ఫీజు దీక్ష" నిరసనకు పిలుపునిచ్చింది.

డెస్క్